# నూతన ప్రపంచ క్రమం కోసం మార్గదర్శకాలను నిర్దేశిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదులు

ధృవ

**"తత్వవేత్తలు** ప్రపంచం తీరుతెన్నులు ఎలా వున్నాయో పలు విధాలుగా మనకు వివరించి చెప్పారు. అయితే మనం చేయాల్సిందల్లా దాన్ని మార్చటమే" అన్న కార్ల్‌మార్క్స్ మాటలను మనం ఆచరణలో పెట్టాలి.

కనుక మనం ముందుగా ప్రస్తుత పరిస్థితిని అవగాహన చేసుకొని, దీనిని మార్చటానికి కర్తవ్యాలను నిర్దేశించుకోవాలి. అపుడు వ్యవస్థలో ఎటువంటి మార్పులను తీసుకురావాలో, దానికి అవరోధాలు ఏవైనా వున్నాయా అనే విషయాలను వాస్తవంగానూ, స్వీయాత్మకంగా మనం మన భాద్యతను నిర్వర్తించే ముందు నిశితంగా పరిశీలన చేసుకోవాలి.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితి అస్తవ్యస్తంగా వుంది. కొద్ది సం॥ల క్రితం అమెరికా సామ్రాజ్యవాదులు నూతన ప్రపంచ వరవడి కోసం మార్గనిర్దేశం చేస్తున్నట్టు కనిపించారు. ఇరాక్, అఫ్ఘనిస్తాన్ మొదలైన దేశాల్లో వలె ప్రత్యక్ష యుద్ధాల ద్వారా లేదా లిబియా, గ్రెనడా, సిరియాలలో కీలుబొమ్మల ద్వారా మరియు ఉక్రెయిన్‌లో కూడా యూరోమైదాన్ లాంటి ఒక ఉద్యమాన్ని రూపొందిచడం ద్వారా ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో "పాలన మార్పులను" వారు బలవంతంగా చేస్తున్నారు. ఈ విధమైన నూతన ప్రపంచాన్ని నిర్మించే పని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటివో) మరియు ప్రపంచీకరణల నేపథ్యంలో మొదలయ్యిందని చెప్పవచ్చు. సోవియట్ యూనియన్ ప్రణాళికాబద్ధమైన సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ విజయానికి లభిస్తున్న ప్రపంచవ్యాప్త ప్రజాదరణను ఎదుర్కోవడానికి సమాంతరంగా సంక్షేమ రాజ్యం అనే భావనను ఈ విధానం అభివృద్ధి చేసింది కనుక, నయా ఉదారవాదం అని పిలువబడే ఈ విధానంలో కొత్తగా ఏమీ లేదు, అంతా ఉదారవాదమే. 1930 నాటి గ్రేట్ డిప్రెషన్ తర్వాతనే ఈ రెండూ ముందుకు తెచ్చారు. ఏదేమైనా ప్రజలు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురైనపుడు రాజ్యం జోక్యం చేసుకొని పెట్టుబడులను సమకూర్చి ఉపాధిని కల్పించాలి అని చెప్పిన ప్రముఖ ఆర్థికవేత్త జె.ఎమ్. కీన్స్ మార్గాన్ని సామ్రాజ్యవాద ప్రపంచం అంగీకరించక తప్పలేదు. అప్పటి నుండి వివిధ గుత్తాధిపత్య సమూహాల సహాయంతో ఆస్ట్రియాకు చెందిన ఆర్థికవేత్త ఫ్రెడ్రిక్ హయక్ నేతృత్వంలోని ఆర్థికవేత్తల శిబిరాన్ని వ్యతిరేకిస్తూ మార్కెట్ ఆధారిత వృద్ధి వ్యూహం కోసం ప్రచారం సాగించారు, ఇదే చాలా సం॥ల తర్వాత నయా ఉదారవాద విధానంగా ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా కమ్ముకుంది.

1950ల మరియు 1960ల మధ్యకాలంలో సామ్రాజ్యవాద ప్రపంచం మరియు ప్రపంచ సంక్షోభం వరకు ఈ ప్రచారం కొనసాగింది - 1960ల ద్వితీయార్థం వరకు ఆర్థికంగా మరియు రాజకీయంగా - ఇది హెచ్చుతగ్గులతో కొనసాగుతూనే వుంది.

ఈ పరిస్థితుల్లోనే సోవియట్ యూనియన్ తన స్వభావాన్ని మార్చుకొని పెట్టుబడిదారీ పంథాను అవలంబించిన కొద్ది కాలంలోనే అమెరికా సామ్రాజ్యవాదులకు సవాలుగా నిలిచింది. ఇంచుమించుగా ఇదే సమయంలో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన అనంతరం యూరోపియన్ సామ్రాజ్యవాద శక్తులు కూడా బలహీనపడ్డాయి. ఈ విధంగా ఒకవైపు వలస, అర్థవలస దేశాల ప్రజల విముక్తి పోరాటాలు అభివృద్ధి చెందాయి. సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో సోషలిస్టు చైనా ముందువరుస నాయకుడిగా అవతరించింది. కాబట్టి సామ్రాజ్యవాదం మరియు సోషల్ సామ్రాజ్యవాదం ఒకే కూటమిగా లేరని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఒక సందర్భంలో భావించినా, వారు ప్రజల నిజమైన శత్రువులుగా ఉన్నారని, మార్క్సిస్ట్-లెనినిస్టులు ఆ పోరాటాలకు నాయకత్వం వహించినపుడు స్పష్టంగా కనిపించింది. 1980ల మధ్య నుండి సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం తన సైనిక విన్యాసాలను అతిగా విస్తరించిన కారణంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. సోషలిస్టు ముసుగును ధరించియున్నప్పటికీ ఆ చిక్కుల్లో నుండి బయటపడలేకపోయింది. అంతేకాక, సోవియట్ రిపబ్లిక్కులతో యుఎస్ఎస్ఆర్‌ను ఏర్పాటు చేయడంలో లెనిన్, స్టాలిన్‌ల కాలంలో వారు జాతుల సమస్య పట్ల సరైన విధానంతో వ్యవహరించడానికి కృతజ్ఞతాబద్ధులై ఉంటాయి. పెట్టుబడిదారీ వాతావరణం యొక్క సంక్షోభ సమయంలో అవి యుఎస్ఎస్ఆర్ నుండి బయటకు వెళ్ళడానికి శక్తిని సంపాదించుకునేంతగా ఆ ప్రత్యేక రిపబ్లిక్కు అభివృద్ధి చెందాయి. చివరికి సోవియట్ యూనియన్ పూర్తిగా విచ్ఛిన్నమైపోయింది. ఒకపక్క యుఎస్ఎస్ఆర్ విచ్ఛిన్నమై పోవడం మరోపక్క సోషలిస్ట్ చైనా మార్కెట్ సోషలిజం ముసుగులో పెట్టుబడిదారీ పంథాను అనుచరించడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రజా పోరాటాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి.

ప్రపంచీకరణ, వాషింగ్టన్ ఒప్పందం ఆధారంగా ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) ఏర్పాటు వాస్తవానికి ఆర్థికంగా బలహీనమైన దేశాలను మరింత దోచుకోవడానికి సామ్రాజ్యవాద శక్తుల మధ్య వైరుధ్యాలను సజీవంగా ఉంచే సాధనాలు.

సామ్రాజ్యవాదులకు ఆర్థిక వ్యవస్థలను తెరవడానికి, వాణిజ్యం మరియు పెట్టుబడులపై అన్ని ఆంక్షలను

తొలగించడానికి ఇది ఉద్దేశించబడింది. ఈ కుట్రలో అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF), ప్రపంచ బ్యాంకు మరియు ప్రపంచ వాణిజ్య సంస్థల త్రయం ప్రధాన ఉపకరణాలు. ఈ చర్యలను ప్రపంచవ్యాప్తంగా అమలు చేయడం ద్వారా అమెరికా సామ్రాజ్యవాదులు ప్రపంచాధిపత్యం నెరపడానికి నూతన పద్ధతిని ఎంచుకున్నారు !

కానీ స్వల్ప వ్యవధిలోనే సమస్య తలెత్తింది. ప్రపంచం ఇంధన సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకొని మధ్య తూర్పు ఆసియా, ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికాలకు చెందిన 15 సభ్య దేశాలు చమురు ఉత్పత్తి మరియు ఎగుమతి దేశాలు (ఒపెక్) 1960లలో కూటమిగా ఏర్పడ్డాయి. ఈ కూటమి ప్రపంచంలో 85 శాతం చమురు వ్యాపారం చేస్తున్న 'షెల్' వంటి అతి పెద్ద కంపెనీల (సెవెన్ సిస్టర్స్‌గా పిలువబడే)ను సవాలు చేయడమే కాకుండా, బ్రెటన్ వుడ్స్ ఒప్పందం మేరకు డాలరును అంతర్జాతీయ ద్రవ్య మార్పిడి మాధ్యమంగా కొనసాగిస్తున్న విధానానికి 1973లో మొట్టమొదటిసారిగా అడ్డుకట్ట వేయగలిగాయి. ఇది సామ్రాజ్యవాద శక్తుల మధ్య వైరుధ్యం తప్ప మరొకటి కాదు. అంతే గాకుండా సామ్రాజ్యవాద దేశాల కబంధ హస్తాల నుండి నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు అభివృద్ధి చెందడానికి గొప్ప అవకాశాన్ని కూడా కల్పించింది. ఈ మొత్తం మార్పులన్నిటినీ మావో నాయకత్వంలోని చైనా కమ్యూనిస్టు పార్టీ 'తృతీయ ప్రపంచ అభివృద్ధి పథం'గా అభివర్ణించింది.

కానీ రెండు బలీయమైన శక్తుల మధ్య ప్రపంచ ఆధిపత్యం కోసం వివాదం జరుగుతున్న ఆ సమయంలో అంటే రెండు అగ్రరాజ్యాలు పెరుగుతున్న కాలం అది. పరోక్ష యుద్ధాలు అలాగే ఆఫ్ఘనిస్తాన్ వంటి ప్రత్యక్ష దురాక్రమణలు క్రమం తప్పకుండా జరిగే వ్యవహారాలు. కొన్ని సందర్భాల్లో వారు నేరుగా జోక్యం చేసుకోవాల్సి వచ్చినప్పటికీ అసాధారణ శక్తుల ఎంపికతో కూడిన ప్రభుత్వాన్ని స్థాపించడానికి "పాలన మార్పు" అని పిలువబడే ఆలోచన ప్రత్యక్ష జోక్యానికి ప్రత్యామ్నాయంగా నిలిచింది. ఇదే సమయంలో పెట్టుబడిదారీ ఆర్థికవేత్తల మధ్య గొడవ మొదలైంది. హయక్ ప్రతిపాదించిన మార్కెట్ ఆధారిత ఆర్థిక విధానాన్ని పక్కన బెట్టి కీన్స్ ప్రతిపాదించిన 'సంక్షేమ రాజ్య భావన' మరొకసారి అంతర్జాతీయ విధానంగా రూపుదాల్చింది. ఆర్థిక శాస్త్రానికి నోబెల్ బహుమతిని 1969లో అందించడం ప్రారంభించినా, 1973 తర్వాతే ఇవ్వడంలో ఆశ్చర్యం లేదు. హాయెక్‌కు 1974లో నోబెల్ లభించింది. ఆ తర్వాత రెండు సంవత్సరాలకే మార్కెట్ ఆర్థిక వ్యవస్థ వ్యాప్తికి ప్రసిద్ధి చెందిన ఒక అమెరికన్ ఆర్థికవేత్త మిల్టన్ ఫ్రైడ్‌మన్‌కు ఈ పురస్కారం లభించింది.

కానీ అంతర్జాతీయంగా సోవియట్ అగ్రరాజ్యం అటువంటి ముప్పును కలిగిస్తోంది, కానీ దీనిని ప్రవేశపెట్టలేకపోయింది. బలహీన ఆర్థిక వ్యవస్థలకు షరతులు నిర్దేశించడానికి ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్ అనే రెండు ఆయుధాలను ఉపయోగించి సామ్రాజ్యవాదులు సంతృప్తి చెందవలసి వచ్చింది. ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం అనేది సంచలన పదంగా మారింది.

సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమూ, మార్కెట్ సోషలిజం పేరుతో చైనా పెట్టుబడిదారీ విధానాన్ని అవలంబించడం ప్రజా విప్లవోద్యమాలపై ప్రతికూల ప్రభావాన్ని పడవేసాయి. సోవియట్ విచ్ఛిన్నం కారణంగా ద్విధ్రువ ప్రపంచం తెరమరుగై చిన్న దేశాల అభివృద్ధికి బాటలు వేసింది. ఇక చైనా తన పంథాను మార్చుకున్న కారణంగా అంతర్జాతీయ నాయకత్వ సమస్యను ముందుకు తీసుకురావడమే కాకుండా సామ్యవాద విధానపు ఆవశ్యకతను, అవసరాన్ని ప్రజల దృష్టికి తీసుకువచ్చింది.

కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో ప్రతిఘటనలు బలహీన పడ్డాయి. పార్టీలలో పలు చీలికలు ఏర్పడి, వాటిలో కొన్ని మార్క్సిజమ్ మూల సూత్రాలను ధిక్కరించే స్థాయికి దిగజారిపోయాయి.

ముందు తెలిపిన పరిస్థితులను అవకాశంగా తీసుకొని అమెరికా సామ్రాజ్యవాదులు ప్రతిచోటా షరతులను నిర్దేశించే పరిస్థితిని సృష్టిస్తూ, ఏకధ్రువ ప్రపంచం స్థాపనే లక్ష్యంగా సాగారు. కానీ రెండు విభిన్న పార్శ్వాల నుండి అమెరికా సామ్రాజ్యవాదానికి గట్టి ప్రతిఘటనలు ఎదురయ్యాయి. ఇరాక్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, వెనిజులా, ఉత్తర కొరియా, సూడాన్ మొదలైన వైవిధ్యభరితమైన భావజాలం కలిగిన కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలు అమెరికా సామ్రాజ్యవాదుల పురోగతిని ప్రతిఘటించడం ప్రారంభించాయి. శత్రువులు అని పిలువబడే వారిని ఓడించిన తరువాత అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాదుల క్రూరమైన అణచివేత మరియు దోపిడీలో లోతును తాము కనుగొన్నప్పుడు సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదానికి, తూర్పు ఐరోపాలోని సోషలిస్టు రాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడటానికి మతం మీద, ప్రత్యేకించి ఇస్లాంపై ఆధారపడిన శక్తుల నుండి బూమరాంగ్ ప్రభావంతో కూడా ప్రతిఘటనలు ప్రారంభమయ్యాయి. ముందున్న వారిని 'వంచక రాజ్యాలు' అని, రెండోది ఇస్లామిక్ టెర్రరిస్టులుగా అమెరికా ముద్ర వేసింది. ఆర్థిక ఆంక్షల నుండి ప్రత్యక్ష సైనిక జోక్యం వరకు అన్ని క్రూరమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. బలహీనమైన రష్యా, ఇంకా సైనిక అగ్రరాజ్యమే అయినప్పటికీ, తన ఆర్థిక, రాజకీయ సంక్షోభం నుండి బయటపడే ప్రయత్నంలో చాలా చిక్కుకుపోయి, నిష్క్రియాత్మక ప్రేక్షకుని పాత్ర వహించింది. ఆసియా శక్తిగా తనను తాను అభివృద్ధి చేసుకొనే పనిలో నిమగ్నమై ఉన్న చైనాకు కూడా ఇది వర్తిస్తుంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రధాన భూభాగం నుంచి హార్న్ ఆఫ్ ఆఫ్రికాలోని సూడాన్ వరకు తాను సృష్టించిన ముత్యాల దండ (String of Pearls) ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తన

నావికా సైన్యాలను నెమ్మదిగా, కానీ స్థిరంగా అభివృద్ధి చేస్తోంది. అంతేకాక, అమెరికా ప్రచార యంత్రాంగం ప్రపంచవ్యాప్తంగా ప్రజల అభిప్రాయాలను ముంచెత్తింది, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ లేదా ఇరాన్ వంటి దేశాలపై యుఎస్ దురాక్రమణలు లేదా సైనిక మోహరింపులు లేదా సాయుధ దాడులను వ్యతిరేకించిన మార్క్సిస్ట్-లెనినిస్టులలో ఒక వర్గం తమ అభిప్రాయాన్ని సమతుల్యం చేసుకోవడానికి ప్రయత్నించింది. సద్దాం హుస్సేన్ లేదా ఇస్లామిక్ ఛాందసవాదానికి వ్యతిరేకంగా యుఎస్ ప్రచారానికి గట్టిగా మద్దతు ఇచ్చింది. నిజం చెప్పాలంటే ఒకానొక సమయంలో అమెరికా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా వచ్చే ప్రతిఘటనను బలహీనపరిచేందుకు తనపై తానే తీవ్రవాద దాడులకు కూడా పూనుకొంది.

చైనా యొక్క ఆర్థిక, రాజకీయ మరియు సైనిక వృద్ధిని గుర్తించి, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దాని ఏకపక్ష సముద్ర ఆధిపత్యంలో సవాళ్లను ఎదుర్కొంటున్న అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా మరియు భారతదేశంతో కూడిన క్వాడ్ (QUAD) అనే కూటమిని నిర్మించింది. ఇది చైనాకు వ్యతిరేకంగా ఏర్పడిన బహిరంగ కూటమి. దీనికి ప్రతిగా చైనా 'షాంఘై సహకార సంస్థ'ను ఏర్పాటు చేసింది. ఇది ప్రధానంగా ఒక వర్తక, వాణిజ్య సంస్థ. అందులో రష్యా, ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని సభ్య దేశాలు, పాకిస్థాన్ మరియు ఇరాన్‌లు సభ్యదేశాలుగా ఉన్నాయి. భారత్ కూడా ఇందులో సభ్యత్వం తీసుకుంది. రష్యా, కజకిస్థాన్, తుర్క్మెనిస్తాన్, పాకిస్తాన్ మరియు ఇరాన్‌లతో కలిసి చైనా సంయుక్తంగా సైనిక విన్యాసాలను నిర్వహించింది. భారత్‌ను కూడా ఆహ్వానించింది. కానీ భారత్ క్వాడ్ దేశాలతో కలిసి సైనిక విన్యాసాలలో పాల్గొంది.

ఈ నేపథ్యంలోనే చైనా, రష్యాలు రెండూ తమ ఆర్థిక వ్యవస్థలను పటిష్టం చేసుకోగలిగాయి. పశ్చిమ యూరప్ దేశాలు, ముఖ్యంగా జర్మనీ, కొంత పరిమితులతో ఫ్రాన్సు, రష్యాతో తమ సంబంధాలను వృద్ధి చేసుకున్నాయి. అందులో భాగంగానే రష్యా నుండి జర్మనీకి గ్యాస్ సరఫరాకు పైప్‌లైన్ వేసేందుకు నార్డ్-2 పేరుతో ఒప్పందం కుదుర్చుకున్నాయి.

2007లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంది. ప్రతిచోటా ఉత్పాదక పరిశ్రమలు మాత్రమే కాకుండా, కొత్తగా పెరుగుతున్న ఐటి మరియు ఐటిఇఎస్ పరిశ్రమలు కూడా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నాయి. వస్తూత్పత్తి పరిశ్రమలే కాకుండా సమాచార సాంకేతిక మరియు తదనుబంధ సంస్థలు కూడా ఎదుర్కొన్నాయి. సామ్రాజ్యవాదులు తమ పెంపుడు మార్కెట్ ఆర్థిక వ్యవస్థ ద్వారా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వ్యయంతో తమను తాము రక్షించుకోవడానికి ప్రయత్నించారు. వాణిజ్యం మరియు పెట్టుబడులను మరింతగా విస్తృతం చేయడం మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క అన్ని రంగాలను పునర్నిర్మించడం - పరిశ్రమ, సేవలు, వ్యవసాయం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం. కానీ కొన్ని దేశాలలో అది తీవ్ర మరియు లోతైన సంక్షోభం కోసం తాత్కాలికంగా వేచి ఉండవచ్చు.

ఉత్తర కొరియా, ఇరాన్, అన్నిటికన్న మించి ఆఫ్ఘనిస్తాన్ వంటి అనేక పురోగతుల నుండి వెనక్కు తగ్గవలసిన పరిస్థితిని అమెరికా సామ్రాజ్యవాదులు ఎదుర్కొన్నారు.

ప్రపంచ ప్రజలకు మళ్ళీ ఎంతో అనుకూలంగా ఉండే పరిస్థితి ఏర్పడింది. నిష్పక్షపాతంగా విప్లవాత్మక పరిస్థితి ఉంది, ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ పరిస్థితిని ఉపయోగించుకోవడానికి తగిన విధంగా సిద్ధపడాలి.

ఇంతలో, ప్రపంచవ్యాప్తంగా ఒక కొత్త కరోనా వైరస్ దాడి ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలను, జీవనోపాధిని దెబ్బతీసింది. పరిశ్రమలన్నీ దాదాపుగా నిలిచిపోయాయి. దేశాలకు దేశాలు మొత్తంగా ఆర్థిక, రాజకీయ సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి.

ఈ సమయంలో అమెరికా ఒకేసారి అనేక పక్షులను చంపడానికి ప్రయత్నించింది. మొదటి చర్యగా ఇప్పటికీ ప్రపంచంలో తనకు పోటీ రాగల బలీయమైన శక్తిగా వున్న రష్యాను దెబ్బకొట్టడానికి పక్కనే వున్న ఉక్రెయిన్‌ను యూరోపియన్ యూనియన్‌లోనూ, నాటోలోను చేరవలసిందిగా ప్రోత్సహించి రష్యాతో విభేదించేటట్టు చేసింది. ఇదే కోవలో రష్యాతో బలపడుతున్న ఫ్రాన్సు, జర్మనీల సంబంధాలకు చెక్ పెట్టే విధంగా నాటోను శక్తివంతం చేసి నాటో దేశాలకు మరిన్ని ఆయుధాలను, సైనిక బలగాలను సరఫరా చేయాలనుకుంది. అందుకు తనకు అత్యంత ఆదాయాన్ని సమకూర్చే ఆయుధ పరిశ్రమలను మరింత విస్తరించి, దేశంలో బహుళ జాతీయ విధానాన్ని అనుసరించడం ద్వారా తనతో విభేదించేవారు లేకుండా చేయాలనుకుంది. కానీ ఇక్కడ కూడా పెంటగాన్ విధానం గురి తప్పింది. రష్యా ఉక్రెయిన్‌లో సైనిక దండయాత్రకి దిగింది. యుద్ధ రంగస్థలం యొక్క ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకుంటే, రెండువైపులా అమానవీయమైన మారణహోమాన్ని కొనసాగిస్తున్న ఒక పరిస్థితిని ఇది సృష్టించింది. ఇది అమెరికా మరియు నాటో కూటమి రష్యాతో చేస్తున్న పరోక్ష యుద్ధం. ఇరుపక్షాలు తమ సొంత ప్రపంచ వ్యూహాన్ని నెరవేర్చుకోవడానికి తమ సామ్రాజ్యవాద లక్ష్యాలను కలిగి ఉన్నాయి. యుద్ధాన్ని ఆపడానికి ప్రపంచ ప్రజలు తమ గొంతులను పెంచాలి. ఇక్కడ కూడా యుక్రెయిన్ సార్వభౌమాధికారాన్ని అధికం చేస్తామన్న యుఎస్ ప్రచారం ప్రగతిశీల శక్తులను తప్పుదోవ పట్టించే విధంగా ఉంది, ఎందుకంటే శాంతి ఒప్పందం కుదుర్చుకునే అధికారం ఉక్రెయిన్ చేతిలో లేదు, పెంటగాన్ చేతిలో వుంది.

అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచబ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థల త్రయం తలచుకుంటే ఒక దేశాన్ని ఎలా నాశనం చేయగలవో మనం చూస్తున్నాం. జరిగిన విపత్తు అంతటికీ కోవిడ్-19 ఒక్కటే కారణమని చెప్పలేం, కానీ విచిత్రమైన

సలహాను సంతృప్తిపరచడానికి అది ఉద్దేశించబడినది, వ్యవసాయ ఉత్పత్తిని సేంద్రియ పంటలకు క్రమబద్ధంగా పునర్నిర్మించడం ద్వారా వినాశనం సృష్టించింది. ఐఎంఎఫ్ త్రయం సలహా సంప్రదింపుల పాత్రతో ప్రముఖ సామాజిక కార్యకర్త వందనా శివ అనుసంధానమై ఉన్నందున ఇది భారత్‌తో మరింత ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంది. అధిక ధరల పెరుగుదలతో శ్రీలంక ప్రజలు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చారు. పోలీసు కాల్పుల్లో నిరసనకారులు మరణించారు. పాలకవర్గాల్లో చీలికకు ఈ సంకట పరిస్థితి కారణమయ్యింది.

ఒక విధంగా చెప్పాలంటే సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు మరియు పాలకవర్గాలకు, ప్రజలకు మధ్య వైరుధ్యం రెండూ పెరుగుతున్నాయి. సామ్రాజ్యవాదానికీ, ప్రజలకూ మధ్య వైరుధ్యం ఇప్పుడు తరంగాలుగా అభివృద్ధి చెందుతోంది, ఆ తర్వాత పతనమౌతుంది. వైరుధ్యం తగినంత పదునుగా లేనందున కాదు, స్వీయాత్మక శక్తుల బలహీనత వల్ల. ఉద్యమ నాయకత్వం సోషలిస్టు రాజ్యం ఉనికి గురించి పెద్దగా ఆలోచించకుండా, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్యతను పెంపొందించి దృఢంగా పోరాడటం విప్లవ మార్క్సిస్టుల కర్తవ్యంగా మారింది. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితికి సంబంధించిన చర్చ అవసరం.

★★★★★